



హోటల్ మౌర్య.

ఐదవ అంతస్తులోని ఏసీ రూమ్‌లో అతను ఆమెని మెత్తటి డబుల్ కాట్ పైన మొరటుగా పడేశాడు.

లిక్కర్ కాబినేట్ తెరచి షాంపైన్ ఓపెన్ చేసి గడగడ తాగేశాడు.

నిషా నషాళానికి ఎక్కింది.

నిశ్శబ్దం... చాలా నిశ్శబ్దం.

పగిలిన ప్రతిమలా అలసిన అప్సరసలా ఉందామె.

ఆమె గుండె గాడి తప్పినట్లు కొట్టుకుంటోంది. ఒళ్ళంతా చెమటలతో తడిసి పోయింది. విభ్రాంతి, భయాందోళనలతో ఆమె అతనివైపు విశీతంగా చూసింది.

మొహం మీద దాదాపు ఇరవై కుట్లు పడినట్లున్నాయి. దొడ్డు ముక్కు... ఉబ్బిన చెంపలు... ముఖం నిండా పాచ్‌వర్క్‌తో ముఖానికి గాయాలు కనబడకుండా తాత్కాలిక సర్జరీ వ్యవస్థీకరించే ప్రయత్నంలో సఫలీకృతుడయ్యాడతను. అయినప్పటికీ అక్కడక్కడ ముఖం మీద కనిపించే మైక్రో టేప్ గాయాల తాలూకు ఛాయల్ని మరుగు పర్చలేపోతోంది.

క్లోవ్స్ సెంట్ పరిమళం అతని దగ్గర నుంచి రివ్వు రివ్వున వీస్తోంది.

టెన్షన్‌లో మెడ నరాలన్నీ లాగేస్తున్నాయామెకి...

తిమింగిలాలు తిరుగుతున్న సముద్రంలో పడినట్లుందామెకి...

బల్లెంలాంటిదేదో గుండెల్లో గుచ్చుకున్నట్లుందామెకి...

మనసులోని దుఃఖం పొంగు కొస్తుంటే గదంతా పరికించి చూసింది.

గోడలకి వినీర్ పానెలింగ్...ఆపైన నగ్నంగా ...అర్ధనగ్నంగా చిత్రించిన పెయింటింగ్స్ ఒక క్రమ పద్ధతిలో తగిలించి వున్నాయి.

సీలింగ్‌కి వేలాడుతున్న కళ్ళు మిరమిట్లు గొలిపే షాండిలైర్స్... పెద్ద పెద్ద బ్లాంకెట్ సోఫా సెట్లు... మెత్తటి, తియ్యటి, చల్లటి గాలితో మత్తు గొలిపే సెంటువాసన.

శరీరంలో అదోలాంటి గుగుర్పాటుతో ఆమె లేవబోయింది.

"నో. బేబీ! నో. అలాంటి పిచ్చి పనులు చెయ్యకు. నేనెవరో తెలిస్తే నీ గుండె ఆగి చచ్చిపోతావ్. కమాన్... కూల్ డౌన్.

అతను ఆమె చెంపల దగ్గరకి వచ్చాడు.

"నీ పేరేమిటన్నావ్? ఓ. గుర్తుకొచ్చింది. పా...వ...ని! వెరీ నావెల్ అండ్ బ్యూటిఫుల్ నేమ్. పేరుకు తగ్గ ఫిగర్ కూడా ఉంది. సుమా. నువ్వొక మధుర మనోజ్ఞ శిల్పానివి."

వెర్రి ఉన్మాదంతో అతను నవ్వుతుంటే రేకు డబ్బాలో గోళీకాయలు వేసి కదిలిస్తే వచ్చే ధ్వనిలా ఉంది.

"ఇదేమిటో తెలుసా? ఫఫ. నేనొట్టి ఫుల్‌ని. దీని సంగతి నీకెలా తెలుసు? నేనే చెబుతాను. రా..."

అతను జేబులోంచి రెండు చదరపు సెంటీమీటర్ల మైక్రోచిప్ బయటకు తీశాడు. మరో చేత్తో ఆమె రెక్క పట్టుకుని బలవంతంగా కిటికీ దగ్గరకు తీసుకెళ్ళి కిటికీ తెరలను తొలగించాడు.

అర్థరాత్రి చీకటిని చీలుస్తూ పిశాచాల హోరు గాలి గదిలోకి దూరినట్లయింది.

పావని క్రిందికి చూసింది.

పచ్చని లాన్. ఆ లాన్ మధ్యలో స్విమ్మింగ్ పూల్. నలువైపుల నుంచీ రంగు రంగుల కాంతి పడుతూ వింత సోయగాలు ఉట్టిపడుతున్నాయి.

అతను మైక్రోచిప్‌ని దాంతోబాటు పేపర్ వెయిట్‌ని ఒక కర్చీఫ్‌లో పెట్టి సరిగ్గా స్విమ్మింగ్ పూల్ మధ్యలో గురి చూసి పడేశాడు.

బ్యాక్‌పాకెట్ నుంచి రిమోట్ కంట్రోలర్‌ని తీసుకుని అంచెలువారిగా మూడు బటన్స్ నొక్కుతూ ఆపరేట్ చేశాడు.

అంతే.

క్షణం నిశీధి వణికేటట్లు పెద్ద ప్రేలుడు... స్విమ్మింగ్‌పూల్‌లోని నీళ్ళు ఎగిసి ఆకాశానికి అంటుకున్నట్లు పెద్ద అలజడి.

"చూశావా? ఇలాంటిదే నీ భర్త దగ్గరుంచాను నేను తలుచుకుంటే ఇక్కడ్నుంచే నీ భర్త శరీరంలోని అణువణువుని నామ రూపాల్లేకుండా చేయగల్ను. మైండ్ ఇట్...బైదిబై ఈ పేపర్లు చూడు

అతను ఆమెని మళ్ళీ మంచం మీదికి తోసేశాడు. డెకోలామ్ టేబిల్ మీదున్న న్యూస్ పేపర్లను తీసుకుని ఆమె మీదికి విసిరాడు.

"గూండాల గుండెల్లో గుబులు పుట్టించే ఇన్స్‌పెక్టర్ ఆదిత్య పిచ్చివాడిలా వీధుల వెంబడి, రైల్వేస్టేషన్లో, పార్కులలో తిరుగుతున్నాడు. అతను ప్రాణంకన్న మిన్నగా ప్రేమించే అతని భార్యని ఎవరో కిడ్నాప్ చేశారు. అతని కోసం పోలీసులు నిగావేసి ఉంచారు...

పేపరు చదువుతున్న పావని గుండె అట్టడుగు పొరల్లో ఒక కలవరం... కల్లోలం రేగుతూంది.

అతను మరోసారి వికట్టాహాసం చేశాడు. గుడ్ల గూబలు అరచినట్లు, విరుత పులులు గాండ్రించినట్లు అంతా మిక్సయిన అదో టైపు నవ్వది.

పావనికి పిచ్చెక్కినట్లవుతోంది. ఆత్రంగా మరో పేపర్ అందుకుంది.

"ఇన్స్‌పెక్టర్ ఆదిత్య కనిపించటంలేదు. బహుశా అతని భార్యని కిడ్నాప్ చేసిన వాళ్ళే అతన్ని కూడా కిడ్నాప్ చేసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. నగరమంతా పోలీసు బందోబస్తుతో నిఘావేసి ఉంచారు. కనిపించినవారికి ఈ దిగువ ఫోన్లో వెంటనే తెలుపగలరని కమీషనర్ గారు కోరుతున్నారు...

ఆ మేటర్ కింద పావని ఫోటో, ఆవిడ ప్రక్కన మరో ఫోటోలో గెడ్డం పెరిగిపోయిన పిచ్చివాడిలా తిరుగుతున్న ఆదిత్య ఫోటోని ప్రచురించారు.

పావనికి దుఃఖం ఆగటంలేదు. రెండు చేతుల్తో ముఖాన్ని కప్పుకుని వెక్కి వెక్కి ఏడ్వటం మొదలెట్టింది.

"రిలాక్స్, బేబీ! రిలాక్స్. మిగిలిన ఆ పేపరు కూడా చదువు" అన్నాడతను.

మూడో పేపర్ అందుకుంది పావని.

"నేరస్థుల గుండెల్లో పిడుగులాంటి ఇన్స్‌పెక్టర్ ఆదిత్య లేకపోవటంతో గూండాలు, స్ట్రీట్ ఫైటర్స్ విందులు చేసుకుంటున్నారు. ముఖ్యంగా "బ్లాక్ డాన్" అందరికి ఘనమైన పార్టీ ఇచ్చినట్లు తాజావార్త. ఆ విందులో అతని ప్రత్యర్థి టైగర్ రాకపోవటం మరో విశేషం. బ్లాక్‌డాన్, టైగర్ల మధ్య పెద్ద గొడవ ఉత్పన్నమయిందని పోలీసులు అంచనా వేస్తున్నారు..."

పావని చటుక్కున తలెత్తి అతని మొహంలోకి చూసింది.

"యస్. ఐయామ్ ది గ్రేట్ టైగర్! మిగతా విషయాలు నువ్వు అర్థం చేసుకునే ఉంటావు. నీ భర్త క్షేమంగా నీకు దక్కాలంటే నువ్వు నేను చెప్పినట్లు చెయ్యాలి. కాదంటావా? ఆగు సెకన్లు చాలు. నీ భర్త దేహం ముక్కలైపోతుంది. ఏమంటావ్?"

అతన్ని చూస్తుంటే పావని గుండెల్లో తాండలు తిరుగుతున్నట్లుంది.

"ఏం కావాలి నీకు?" అంది— అసహ్యించుకుంటూ.

"నువ్వు!నీ సహకారం.దట్సాల్. ఇవి రెండే. ఏమంటావ్?"

"అది జరగని పని. యూ డర్టీ రోగ్! ఒక అబలని మత్తు మందిచ్చి నిస్సహాయురాలిగా చేసి నువ్వాడినట్లు ఆడించుకోడం అదొక మగతనం అనుకున్నావా? నెవర్. నీ కోరిక ఎప్పటికి నెరవేరదు...

ఆమె మాటలు పూర్తవముందే టైగర్ ఆమె దగ్గరకు వెళ్ళాడు. భుజాలు పట్టుకుని దగ్గరకు లాక్కున్నాడు.

పావని గింజుకుంది.

"పావనీ" సంచవంతో అతడి చేతులు ఆమె పై నర్తిస్తున్నాయి. మత్తుగా ఆమె తలను తన ఛాతీ మీదికి లాక్కున్నాడు.

అతని శరీరంలో స్పార్క్ మొదలైంది. ఆమె

## మనీషా పరిశోధన

మాధురీ దీక్షిత్— సంజయ్‌దత్‌ల ప్రేమ వ్యవహారం అందరికీ తెలిసిందే! ఇద్దరూ ఎక్కడున్నా ఒకరినొకరు గాఢంగా ప్రేమించుకుంటారు. ఈ ప్రపంచంలో ఇద్దరూ ఎక్కడెక్కడ వున్నా తరచు ఫోన్లలో మాట్లాడుకుంటారు. ఒకరి క్షేమం ఒకరు తెలుసుకుంటారు. వీళ్ళిద్దరి ఫోన్ల సంభాషణ గురించి ఒక ఆంగ్ల సినీ పత్రిక ప్రచురించింది కూడా! ఇంతకీ వీళ్ళ సంభాషణ గురించి విన్నది ఎవరనుకున్నారు? మనీషా కోయిరాలా! సంజయ్



— మాధురిల ప్రేమ వ్యవహారం మీద ఆమె ఏమైనా పరిశోధన చేస్తోందో ఏమో మరీ!

ఎర్రని దొండపండు పెదవుల్ని మున్పిత్తంగా కొరి కాదు. లోయల్లోంచి ఎదిగిన ఎత్తయిన శిఖరాగ్రాల వంటి వక్షోజాలు అతడిలోని మగతనాన్ని సవాల్ చేస్తున్న పిడిబాకుల్లా — శరీరాన్ని నులిమేస్తున్నాయి.

పావని అతన్ని ఛాతీమీద గుద్దుతూ తప్పించుకోవాలని శతవిధాల ప్రయత్నిస్తోంది. అలసిపోతూంది.

ఉన్మాదంతో చూస్తున్న అతని కళ్ళు అరమోడ్పులయ్యాయి. కాంక్ష అవష్టబ్దమై అతన్ని కాల్చుతుంటే ఆడుకునే ఉద్రేకం తప్ప మాట్లాడుకునే వ్యవధిలేనట్లు ఆమెని పరుపుపైన బొమ్మలా పడేస్తూ వివస్త్రగా చేసేశాడు.

అనాఘ్రాదిత ఆమె మేని వొంపులు రెచ్చగొడుతున్నాయ్.

"యూ ఆర్ గ్రేట్, పావనీ!... కలవరింతగా అన్నాడతను.

ఆ గదిలో గాలి గడ్డకట్టుకుపోయింది. కాలం స్తంభించిపోతూంది.

అతని చేతులు ఆమె పాదాల అంచులపైన నున్నని మోకాళ్ళ మీదుగా ఘనకటిస్నెల నునుపుని స్పృశిస్తూ అఖాతపు అంచుల వరకు వచ్చి నును వెచ్చగా తాకాయి.

పావని ఉలికిపాటుతో అరిచింది. నిస్సహాయత ఆవరిస్తుంటే కసిగా అతని చెయ్యిని బలంగా కొరికేసింది.

"ప్లీజ్, నన్ను వదిలేయ్... అంటూ ఆమె రొప్పుతూ గిలగిల్లాడుతుంటే అతను మరింత విజృంభించాడు.

కొండచిలువ మట్టేసినట్లు ఆమెని మట్టేసుకున్నాడు.

అతని స్పర్శతో ఆమెలో విద్యుత్తు జనిస్తూ యావత్ శరీరాన్ని దహించివేస్తున్నట్లుంది.

స్వేదంతో తడుస్తున్న ఆమె నగ్న సౌందర్యాన్ని ఓమారు అపాదమస్తకం పరికించి టైగర్ ఆమె మీదికి వాలిపోయాడు.

"అమ్మా!" సన్నటి కేక.

క్షుత కుద్బాధ చల్లారని క్రూరమృగంలా అతను విజృంభిస్తుంటే అలసిన ఆమె కనురెప్పల అంచుల నుంచి రెండు నీటి బొట్లు బాధగా ఆమె చెంపల పైకి జారాయి.

ఆ నిశబ్ద నీరవ వాతావరణంలో అతడి ఫాల భాగాన అలుముకున్న స్వేదబిందువులు ఎగిరెగిరి ఆమె యెదపై పడుతున్నాయి.

అలసటగా ఒక్కక్షణం ఆగి మళ్ళీ ఆమెని ఆక్రమించుకున్నాడు.

అతని పశుబలాన్ని ఎదుర్కొనే సత్తువలేక నిర్జీవంగా ఉండిపోయిందామె.

# (ఏప్)రియల్ ఫూల్!



ఇతరుల్ని ఏప్రిల్ ఫూల్స్ చేయడమంటే పూజాబేడికి మహాసరదా! తెల్లారితే ఏప్రిల్ ఒకటో తేది అనగా, ఆ రాత్రిపూట 'జో జీతా వొహీ సికిందర్' డైరెక్టర్ మన్సూర్ ఖాన్‌కి ఫోన్ చేసి ఏవేవో ప్రశ్నలు క్విజ్‌లో అడిగినట్లు అడిగి, వాటన్నింటికీ సరైన సమాధానాలు చెప్తే, సింగపూర్ ట్రిప్ ఉచితం అందట. (ఆఫ్‌కోర్స్! గొంతు మార్చిందనుకోండి) సమాధానాలు చెప్పడానికి అయిదు నిముషాల టైం కూడా ఇచ్చిందట. అయిదు నిముషాలు కాగానే మళ్ళీ మన్సూర్‌కి ఫోన్ చేసి సమాధానాలు అడగ్గానే మన్సూర్ అన్నీ కరెక్టుగా చెప్పేసరికి పూజాబేడి పగలబడి నవ్విందట!

ఆమె కనుకొలకుల్లో నుంచి మరో నీటిబొట్టు జారి ఆమె చెంకలపైన అలుముకున్న స్వేదబిందువుల్లో కలిసిపోయింది.

దుఃఖం కట్టలు తెంచుకుంటోంది.

గొంతులో సన్నగా వెక్కిళ్ళు.

ఆమె ఒళ్ళంతా నుగ్గయిపోయింది.

మథించి, మథించి చిలికి, చిలికి వెలికితీసిన "వెన్నె"లా మెత్తబడిపోయింది.

పరిస్థితి పరిమితులు దాటేసి హృదయపు గోడల్ని ఛేదిస్తుంటే తన నిస్సహాయతని వెక్కిరించినట్లుందామెకి. మెదడు పొరల్లో అలల ఆలోచనలు ఆక్రోశిస్తున్నాయ్.

టైగర్ తృప్తిగా నిట్టూర్పు విడిచాడు.

నీలాకాశంనుంచి రాలిపడిన మేఘశకలామా! లేక మేలి ముసుగులో రవళించే రెబెక్కా స్విఫ్ట్ మోహన సౌందర్యమా!!

అదురుతున్న...అలసిన ఆమె కుచకలశాల పైన లాలనగా ముద్దు పెట్టుకున్నాడతను.

పావని ఆలోచనలు పరి పరి విధాలుగా పరుగెత్తుతున్నాయి.

అమూల్యమైనది, పోగొట్టుకోలేనిది తను పోగొట్టుకుంది. తనిక బ్రతికి లాభంలేదు. కానీ చస్తే సాధించేదేముంది? జీవచ్ఛవంలా కనీసం ఆదిత్య కోసమైన అతన్తో సఖ్యతగా ఉన్నట్లు నటించాలి.

టైగర్ ఆమె ముఖంలో సవార్లు చేస్తున్న భావాలను గమనిస్తున్నాడు.

నౌ. కమ్ టుది పాయింట్. నీ భర్త శత్రువులు నాకూ శత్రువులే! నేను వేసే ప్రతి అడుగులో అడ్డుపడి నా బిజినెస్‌ని దెబ్బతీస్తున్నారు. వాళ్ళని మన గుప్పెట్లో పెట్టుకోవాలంటే నీ సహాయం కావాలి. వాళ్ళు నన్ను గుర్తుపడ్తారు. కాని నిన్ను గుర్తుపట్టరు. నువ్వే సాధించగలవు. ఏమంటావ్?

పావని ఆలోచిస్తోంది.

కాదంటే భర్తని చంపేస్తాడు. తను ఎలాగో శవంలా మారిపోయింది. టైగర్‌ని సహకరిస్తూ ఆదిత్యని రక్షించాలి. అంతేచాలు.

"చేశావుగా. ఇది చాలదా? ఇంకా నన్నేం చేయమంటావ్? చెప్పు... అంది అతన్ని అసహ్యించుకుంటూ.

"నౌ యూ ఆర్ ఆన్ ది రైట్ పాత్. నేను చెప్పినట్లు చేయి. వాళ్ళ వీక్ పాయింట్లు నాక్కావాలి. అంతే...

"దానివల్ల నాకేం లాభం?... ఎదురుప్రశ్న వేసింది పావని.

"నీ ఆదిత్య నీకు దక్కుతాడు. అది చాలదా? ...

పావని పెదాలపైన తుష్కరదరహాసం రెప్పపాటున కనిపించి మాయమైంది.

"రైట్. టెల్మీ. వాట్ డు యూ వాంటు డూమీ?.... అంది.

అతని ప్రణాళికలోని ముఖ్యాంశం, చేయాల్సిన పని జాగ్రత్తగా విన్నది. కానీ— వీలు చిక్కితే టైగర్ని హతమార్చాలని ధృడంగా నిశ్చయించుకుందామె.

★ ★ ★ ★ ★ ★

ప్రశాంతి మెమోరియల్ హాస్పిటల్ అంటే అందరికీ తగిన గురి, నమ్మకం. ఎయిడ్స్ వ్యాధి సోకిన వారికి అది ఒక వరం లాంటిది. మందిరం లాంటిదని కూడా కొందరి విశ్వాసం.

ఎయిడ్స్ వ్యాధికి గురై బ్రతుకు మీద ఆశ వదులుకున్న పేషంట్లు అందులో అడ్మిట్ అవుతుంటారు. పది మందిలో ఒకరిద్దరు బతికి బయటపడ్తున్నారు. ఆ ఆశతో అందరు ఆ హాస్పిటాల్లో చేరుతూ వుంటారు.

ప్రశాంతి మెమోరియల్ హాస్పిటల్ చుట్టూ ఎత్తైన ప్రహరీ గోడ. దానిపైన ఎలక్ట్రిఫైడ్ బార్బెడ్ వైర్లు అరేంజ్ చేశారు.

మెయిన్ గేటు దగ్గర వస్తాదుల్లాంటి సెక్యూ



## అమితాబ్ పాపులారిటీ

గత పదిహేనేళ్ళుగా వీటికీ మాటికీ వార్తల్లో అమితాబ్ బచ్చన్ కనిపించినంతగా దేశంలో మరే నటుడు కనిపించలేదని చెప్పొచ్చు. అమితాబ్ బచ్చన్‌కి దేశ విదేశాల్లో వున్న పాపులారిటీ అలాంటిది. మొన్నామధ్య కైరో ఫిలిం ఫెస్టివల్‌కి ప్రత్యేక అతిథిగా అమితాబ్ హాజరైన సందర్భంలో, కైరోలో అతను కాలు మోపగానే వేలాది మంది అభిమానులు స్త్రీ పురుష, వయో భేదం లేకుండా అతన్ని చూడడానికి ఎగబడ్డారట! ఆ సమయంలో ఎన్నో వార్తాపత్రికలు అమితాబ్‌పై సంపాదకీయం కూడా రాశాయి. అమితాబ్ కనుక ఈజిప్టు అధ్యక్షపదవికి పోటీ వేసినట్లయితే హోస్నే ముబారక్‌కు డిపాజిట్లు కూడా దక్కక పోవచ్చని కైరోలోని ఒక ప్రముఖ కార్టూనిస్ట్ వ్యాఖ్యానించాడట కూడా!

రిటీ గార్డులు రాత్రింబగళ్ళు ఎంతో అలర్ట్‌గా కాపలా కాస్తుంటారు.

సర్వసాధారణంగా పేషంట్లని తప్పించి మరెవ్వరిని లోనికి వెళ్ళేందుకు అనుమతి ఇవ్వరు. పేషంట్ ఒకసారి అడ్మిట్ అయితే అతను బతికుండి బయటకు రావాలి. లేదా అతని శవం అతని తాలూకా బంధువులకి గేటు దాటాకే అప్పగిస్తారు. అదీ అక్కడి రివాజు. రోగం అలాంటిది కాబట్టి ఎవరి దగ్గరునుంచీ ఆక్షేపణ రాదు.

రాత్రి ఒంటిగంటయింది.

పావని నర్స్ వేషంలో టైగర్ ఆదేశించినట్లు ప్రహరీ గోడ దగ్గరకు వచ్చింది. వైట్ కలర్ నర్సు డ్రెస్‌లో పాల నురుగలాంటి పాకాల్ని గుట్టుగా దాచుకుని గాఢంగా నిట్టూర్పు విడుస్తున్న ఆమెని చూసి టైగర్ మంత్రముగ్ధుడిలా చూస్తుండిపోయాడు.

పావని క్షేమంగా తిరిగి రావాలని దేముణ్ని మనసారా ప్రార్థించుకున్నాడతను. అతను ఏమాత్రం ఆలస్యం వేయక "వై" ఆకారంలో ఉన్న తీగని ఒక పొడవు బొంగుకి తగిలించి గోడమీది బార్బెడ్ వైర్లను తగిలించాడు.

ఒక పెద్ద మెరుపు మెరిసింది. షార్ట్ సర్క్యూట్ అయి కరెంట్ పోయింది. చిక్కటి చీకటి హాస్పిటల్ లోపల, బయట ఆవరించింది.

"కమాన్, పావనీ! ఆలస్యం చేయకు. అర నిమిషంలో వాళ్ళు మళ్ళీ ఫ్యూజ్ వేసేస్తారు. ఈ లోగా నువ్వు గోడ ఆవలి వైపు చేరాలి. క్విక్..."

పావనిని తన భుజాల మీదకి ఎక్కించుకున్నాడు.

పావని గోడ అంచుల్ని పట్టుకుని వైర్లు తగిలి బట్టలు చిరగకుండా జాగ్రత్తగా లోపలికి జంప్ చేసింది. కాళ్ళు కలుక్కుమన్నాయి.

ఆమె జంప్ చేయడం కరెంట్ రావటం మధ్యలో రెప్పపాటు తేడా. ఏమాత్రం ఆలస్యమైతే పావని విద్యుత్ ఘాతానికి గురయ్యేది.

పావని మెల్లగా నడిచివెళ్తోంది. అప్పుడామె ఒక విషకన్యలా, మృత్యువిహంగంలా ఉంది. ఆమె కళ్ళూ, మెదడూ వేగంగా పని చేయటం మొదలెట్టాయి.

బయట కారిడార్ ముందు బోగన్‌విల్లా మొదలుకుని ఫెరన్ వరకు రకరకాల పూలచెట్లు... మనోజ్ఞమైన వాతావరణం. మనిషి మనసుని ప్రశాంతత చేకూర్చే రమ్య స్వర్గంలా ఉంది.

పావని తెలివిగా మిగతా నర్సులతో కలిసిపోయింది.

వార్డులు నీటుగా ఉన్నాయి. ఎటు చూసినా తెలుపే. ఫ్లోర్‌ని ప్రతిరోజూ ఫినైల్‌తో కడిగి క్లీన్ చేస్తున్నట్లున్నారు. అద్దంలా మెరుస్తోంది.

అలాంటి స్థానంలో అప్పుడే అభ్యంగన స్నానం చేసినట్లు నర్స్ యూనిఫామ్‌లో పావని ఉదయ భానుని లేత కిరణాల్లాగా, కడిగిన ముత్యంలా ప్రకాశిస్తుంది.

వార్డులో పేషంట్లు నీరసంగా కనిపిస్తున్నారు. అప్పుడే వచ్చిన మరో పేషెంట్‌ని బెడ్ వేసి పడుకోబెడ్తున్నారు— నర్సులు.

పావని ఆ పేషంట్‌ని జాగ్రత్తగా గమనించింది అతనిలో ఏ రోగ లక్షణాలు కనిపించటం లేదు పరికదా ఆరోగ్యంగా నిగనిగలాడుతున్నాడు.

"ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు అలాగే ఉంటారేమో!" అనుకుంది పావని.

మరో సిస్టర్ వచ్చి అతనికి మత్తు ఇంజెక్షన్ ఇచ్చేసింది.

బ్లడ్ టెస్టింగ్ కోసం రక్తం తీసుకుంటారనుకుంది తను. కానీ వాళ్ళు మూడు గ్లూకోజ్ బాటిల్స్ నిండా రక్తం అతని శరీరంలో నుంచీ తీసేశారు.

పావని ఆశ్చర్యపోయింది.

అయితే టైగర్ చెప్పింది నిజమేనా?! నిజమైతే ఇంతకంటే ఘోరం మరెక్కడా ఉండదు.

ఆలోచిస్తున్న పావని కళ్ళు మరో చోట కేంద్రీకృతమయ్యాయి.

ఇద్దరు నర్సులు పూర్తిగా ఢీలా పడిపోయిన పేషంటుని ఆపరేషన్ థియేటర్లోకి తీసుకెళ్తున్నారు.

పావని ధైర్యంచేసి వాళ్ళ వెనకాలే సాయం చేస్తున్నట్లు నటిస్తూ అనుసరిస్తూ తను చూస్తున్నది ప్రతీ విషయం మినియేచర్ ట్రాన్స్‌మిటర్ ద్వారా టైగర్‌కి వివరాలు అందిస్తోంది. మరోవైపు అలాంటిదే మరో మినియేచర్ మూవీ కెమెరాతో షాట్స్ తీస్తూ వెళ్తోంది— జాగ్రత్తగా.

పేషంట్‌ని ఆపరేషన్ థియేటర్‌లో తీసుకెళ్ళాక తనూ లోపలికెళ్ళింది.

పావని అదిరిపడిపోయింది.

అక్కడ డాక్టర్ విష్ణువర్ధన్ ఉన్నాడు!

మన ఫ్యామిలీ ఫ్రెండ్. ఆదిత్య ప్రాణ స్నేహితుడు!!

విష్ణువర్ధన్ అదేమో పట్టించుకునే పరిస్థితిలో లేడు. ఒక డాక్టర్లో ఉండాల్సిన నిర్మలత, సౌమ్యము అప్పుడతనిలో మచ్చుకైనా కానరావటం లేదు. అతని కళ్ళు సూర్యగోళాల్లా కనిపిస్తున్నాయి.

అతను పడుకొన్న రోగి దగ్గరకు వచ్చాడు. పక్కనున్న సిస్టర్ పెథడిన్ ఇన్‌జెక్షన్ ఎక్కువ మోతాదులో ఇచ్చేసిందతనికి. రోగి శవంలా ఉండిపోయాడు.

డాక్టర్ విష్ణు, నర్సులు అందిస్తున్న పరికరాలతో ముందు అతని పొట్టని కోశాడు. గ్లౌవుజ్ ధరించిన అతని చేతులు రక్తసిక్తమైపోయాయి.

సాధారణంగా ఆపరేషన్ చేస్తుంటే ఒక పక్క రక్తం ఎక్కిస్తుండాలి. అలాంటిదేమీ జరగటం లేదక్కడ. పైగా అతని రెండు కిడ్నీలు వేరు చేయబడ్డాయి. ఆ తర్వాత గుండె, ఆ తర్వాతర్వాత ముఖ్యమైన ఆర్గాన్స్ తీసేశారు.

ఒక్కొక్క ఆర్గాన్‌ని ఒక్కొక్క ప్రత్యేకమైన గాజు జాడీలో పెట్టి తీసుకెళ్తున్నారు.

పావనికి దాదాపు అంతా అర్థమైపోయింది. మూవీ కెమెరా తన పని తను చేసుకుంటోంది.

పేషెంట్ ఎప్పుడో ప్రాణాలు విడిచాడు.

ఇద్దరు నర్సులు అతన్ని ఓ స్ట్రెచర్ మీద పడేసి కోల్డ్ రూమ్ వైపు బయల్దేరారు. అదెక్కడుందో వాళ్ళకే తెలుసు.

మెరుపులా వాళ్ళిద్దరిని అనుసరించింది పావని.

సిస్టర్లు ఒక గోడ దగ్గరికెళ్ళి గోడమీది బటన్స్ నొక్కారు.

గోడ రెండు భాగాలుగా విడిపోయింది.

(ముగింపు వచ్చే వారం)

# మృత్యు విహంగం

వాళ్ళతోబాటు లోపలికి ప్రవేశించిన పావని ఒళ్ళు జల్లుమన్నది. గొంతువరకు వచ్చిన కేక గొంతులోని స్వర పేటికలోనే పూడ్చుకు పోయింది.

ఆ కోల్డ్ రూమ్‌లో మనిషి ఐదు నిమిషాలు ఉంటే కర్రలా బిగిసికుని పోవటం ఖాయం.

అది మామూలు కోల్డ్ రూమ్ కాదు. అదొక విశాలమైన స్టోర్ రూమ్. శవాల భుజాలను తాళ్ళతో కట్టి వేళ్ళాడదీస్తున్నారు. నెంబర్లు వేస్తున్నారు.

అందులోనే మరికొన్ని చిన్న చిన్న గదులలో మనిషిలోని ముఖ్యమైన ఆర్గాన్స్ కెమికల్స్ ద్వారా ప్రెజర్వ్ వేస్తూ వస్తున్నారు.

పావని వాళ్ళతోబాటూ మళ్ళీ బయటకు వచ్చింది. అయితే టైగర్ చెప్పినట్లు కోల్డ్ రూమ్‌లోనూ, ఆపరేషన్ థియేటర్ లోనూ మినియేచర్ మైక్రోచిప్ బాంబులు పెడ్తూ వస్తోంది.

పావని మానసికంగా బెదిరిపోయింది. ఆమె శరీరం వణుకుతూంది.

టైగర్ చెప్పింది యదార్థమే!

ఎయిడ్స్ వ్యాధి లేకున్నా వ్యాధి ఉన్నట్లు మభ్యపెట్టి మనుషుల శరీరాలలోని ముఖ్యమైన అంగాలను తీసేసి విదేశాలకు పంపిస్తున్నారు. ఇదో రకమైన దొంగ వ్యాపారం. ఖాళీ డొల్లలాంటి శరీరాలను బంధువులకి అప్పగిస్తున్నారు.

టైగర్ మనసులోకి వచ్చాడు పావనికి.

తను వివాహిత. అయినప్పటికీ మదోన్మాదంతో తన శీలాన్ని హరించాడు. కానీ డాక్టరు విష్ణువర్ధన్ అమాయకులెందర్నో పొట్టన పెట్టుకుని మానవ శరీరాలతోనే వ్యాపారం చేస్తున్నాడు.

ఇద్దరూ క్రిమినల్సే!!

కానీ, ఇద్దరిలో తేడా వుంది. డాక్టర్ కంటే టైగర్ ఎంతో మేలనుకుంది పావని. అయితే టైగర్ని మాత్రం తను వదలకూడదు. అతను తన చేతిలో చావాల్సిందే. తప్పదు.

పావని మెల్లగా కారిడార్‌లోకి వచ్చింది.

అప్పుడు చూశాడు విష్ణువర్ధన్— ఆమెని.

పావనిని ఆ రూపంలో చూసి క్షణం సేపు స్టన్ అయ్యాడతను.

అతను తేరుకునేలోగా ట్రాన్స్‌మీటర్ ద్వారా టైగర్‌కి చెబుతూ గార్డు రూమ్ వైపుకి పరుగెత్తింది పావని.

విష్ణువర్ధన్ దూరం నుంచే సెక్యూరిటీ ఆఫీసర్‌ని కేకవేస్తున్నాడు. ఆ కేక పావని పాలిట అదృష్టమైంది.

పావని రొప్పుతూ—

"లోపల శత్రువులు ఎవరో చేరారు. డాక్టరు గారు మీరందరిని రమ్మని కేకవేస్తున్నారు. వెళ్ళండి. క్విక్... అంటూ అరిచింది.

ఆయాసంతో ఆమె కుచ కలశాలు ఎగి సెగిసి పడుతున్నాయి.

అయితే ఆమె ఏమాత్రం ఆలస్యం వేయలేదు మిగిలిన ఒక గార్డు దగ్గరకు వెళ్ళి మగాడికి అతి సున్నితమైన ప్రదేశమంటూ ఒకటుంటుంది. సరిగ్గా అక్కడే దెబ్బ దీసింది కుడి కాలితో.

గార్డ్ నిలువున కూలిపోయాడు.

అప్పటికే టైగర్ గేటు దగ్గరకు వచ్చేశాడు.

తాళం వేసి వుంది. తాళం తీయటానికి సమయంలేదు. విష్ణువర్ధన్ అసలు విషయం చెప్పినట్లున్నాడు. వాళ్ళు తిరిగి పరుగెడుతూ వస్తున్నారు.

"పావనీ! నీ దగ్గరున్న మైక్రోచిప్ గేటు మీద ఉంచేసి దూరంగా నిలబడు. త్వరగా" అన్నాడు టైగర్ టెన్షన్ ఫీలవుతూ.

పావని అతను చెప్పినట్లే చేసింది.

టైగర్ రిమోట్ కంట్రోల్ ఆపరేట్ చేశాడు.

గేటు తునాతునకలైపోయింది. దుమ్ము రేగింది. ఆ దుమ్ములో పావని బయటకు పరుగెత్తుకుని వచ్చి టైగర్‌ని కల్సుకుంది.

టైగర్ ఆమె చెయ్యందుకుని పరుగెత్తాడు.

పావని అతన్తో పరుగెత్తలేకపోతోంది. ఆయాసంతో రొప్పుతోంది.

టైగర్ కాసేపాగాడు.

అతను రిమోట్ కంట్రోల్తో బటన్లు నొక్కుతూ ఉంటే హాస్పిటల్‌లోని ఒక్కొక్క గదుల్లో పెద్ద పేలుడు... గదులు నేల పాలవుతున్నాయి.

హాస్పిటల్‌లో పేషంట్ గది తప్పించి మిగతాదంతా నేలపాలైపోయింది.

విజయం సాధిస్తున్నా అనే సంతోషంతో అతను కేరింతలు కొడుతుంటే పావని లాఘవంగా అతని జేబులోని పిస్తోలు హస్తగతం చేసుకుంది.

నేలపైకి వెన్నెల జార్చలేని ఆకాశంలోని నక్షత్రాలు పొంచివున్న కాలసర్పపు నేత్రాల్లా కిందికి చూస్తున్నాయి.

మట్టూ వున్న దెయ్యాల్లాంటి చెట్లు ఏక్షణంలోనైనా మీద విరుచుకు పడేటట్టుగా నిలబడి వున్నాయి.

టైగర్ ఆ కొద్ది క్షణాల మైమరుపుకి ప్రమాదంలో చిక్కుకుని పోతాడని వూహించుకోలేరు.

అప్పటికే విష్ణువర్ధన్ మెషిన్‌గన్, గ్రనైడ్‌లతో పదిమంది సెక్యూరిటీ స్టాఫ్‌తో అక్కడికి వచ్చేస్తున్నాడు.

వాళ్ళని ఇద్దరూ ఒకేసారి చూశారు.

"కమాన్, పావనీ!"

టైగర్ ఆమె నడుం చుట్టు చేతులేసి జారుడు బండ మీద జారినట్లు లోయలోకి జారిపోయాడు.

విష్ణువర్ధన్ అరుస్తున్నాడు.

"పావనీ! అతన్తో వెళ్ళకు. ఇంకా ముందుకి వెళ్తే నేలలో బూబీట్రాప్స్ అమర్చబడి ఉన్నాయి. నీ ఒక్క అడుగు నిన్ను మృత్యుముఖంలోకి తీసుకెళ్తుంది,, జాగ్రత్త" అన్నాడు.

క్రిందికి జారుతున్న టైగర్ ఓ చెట్టుని పట్టేసుకుని ఆగిపోయాడు. అతని మరో చెయ్యి పావని నడుం మీదున్నది.

టైగర్‌కి విష్ణువర్ధన్ విషయం బాగా తెలుసు. అతనేం చేసినా చెప్పి చేస్తాడు. అదే అతనిలోని ప్రత్యేకత.

వెన్నెముకని ఉక్కుపిడికిలితో పట్టుకున్నట్లు ఫీలవుతూంది పావని.

టైగర్, దగ్గరున్న చిన్న బండరాయిని తీసుకుని క్రిందికి విసిరాడు.

అంతే. రాయిపడిన ప్రదేశంలో బాంబు పేలినట్లు ఆ ప్రదేశమంతా చెల్లా చెదరైపోయింది.

సెక్యూరిటీ వాళ్ళు ఆ మార్గంలో బూబీట్రాప్స్, మైన్స్ నేలలో పాతిపెట్టారని టైగర్ గ్రహించాడు.

ముందుకి వెళ్తే ప్రమాదం.

వెనుక నుంచీ... వెనుక నుంచీ...శత్రువులు.

తప్పించుకోడానికి వ్యవధిలేదు.

అయినా టైగర్ ముఖంలో ఏమాత్రం భయం ఆత్రం, ఆందోళనగానీ కనిపించటంలేదు. పావని అతని గుండె ధైర్యానికి నివ్వెరపోయింది.

"టైగర్! ఆ రిమోట్ కంట్రోల్ నా చేతికివ్వేయ్."

వణుకుతున్న చేతుల్తో అతని కణతమీద పిస్తోలు ఆనించింది పావని.

క్షణంపాటు టైగర్ గుండె కొట్టుకోవడం ఆగిపోయినట్లయింది.

—సావిత్రీ మోహనహరి

''పావనీ!...''

టైగర్ ఏదో చెప్పబోయాడు.

''షటప్. నేను చెప్పినట్లు చెయ్. నువ్వే తెలివి గలవాడివని అనుకుంటున్నావా? నో. నీ అంతటి మూర్ఖుడు ఈ లోకంలో లేడు. మర్యాదగా దాన్ని నాకిచ్చేయ్'' ఆమె కంఠంలో కర్కశం, దృఢత్వం ధ్వనించాయి.

టైగర్ మౌనంగా రిమోట్ కంట్రోల్ని ఆమె కందించాడు.

నవ్వుతూంది పావని, విషకన్యలా.

ఆమె కళ్ళల్లో నీరు చిప్పిల్లేట్టుగా హృదయ కుహరంలోని లావా పెల్లుబికేట్టుగా ఊర్పుల్ని విమ్ముతూ మరీ నవ్వుతూంది.

ఆమె మనసులో ప్రశాంతత చేకూరింది. తనే మైనా బాధ లేదు. తన ఆదిత్యకి ఎలాంటి ధోకా లేదు. అంతేచాలు.

పావనీ మళ్ళీ పిస్తోలుని టైగర్ వైపు గురి పెట్టింది.

కుబుసం విడిచిన త్రాచులా... టైగర్ని కాల్చి కరగించే కొలిమిలా కనిపించిన ఆమె ఆవేశం టైగర్ శరీరం కంపించిపోయింది.

ఆ విషయం పావని గమనించింది. నవ్వాపు కోలేక పకపక నవ్వింది.

''టైగర్! నువ్వు నన్ను తక్కువగా అంచనా వేసుకున్నావు. నేను ఇన్స్పెక్టర్ ఆదిత్య భార్యని. అది మరచిపోయి పెద్ద పొరపాటు చేశావు. నువ్వు బ్రతక్కూడదు. నీలాంటి పశుప్రవృత్తిగల వాడెవడైనా చావల్సిందే. పాపం నీ చావు నా చేతుల్లో ఉన్నట్లుంది.

పావని చేతులు ట్రిగ్గర్ మీద బిగుసుకుంటూ వణుకుతున్నాయి. తను ఒక మనిషిని చంప బోతూంది. క్షణం సేపు ఆమె చేతులు వణికాయి.

టైగర్లో ఏమాత్రం తొణకూ — బెణకూ లేదు మేరు పర్వతంలా నిశ్చలంగా నిల్చున్నాడు.

విష్ణువర్ధన్ అప్పటికే వాళ్ళిద్దరిని చుట్టు ముట్టేశాడు.

''టైగరంటే నువ్వేనా? వెరీగుడ్. పిల్లితో ఎలుక చెలగాటమాడుతుందన్న సామెత నీకు తెలుసా? అదే. అదే. నువ్వూ చేశావు.''

విష్ణువర్ధన్ పకపక నవ్వుతూంటే ఆ నవ్వు నలువైపుల ఆ పరిసర ప్రాంతంలో మారు మ్రోగింది.

టైగర్లో మునుపటిలాగే ఎలాంటి సంచలనం లేదు.

చాలా మామూలుగా ఉన్నాడు.

''విష్ణూ! నువ్వు గొప్ప మేధావివి. నీ మేధా సంపత్తితో నలుగురికి ప్రాణదానం చేయాల్సిన వాడివి తప్పుడు దోవన వెళ్ళి ప్రాణాలు తీస్తున్నావు. నీ దేశం గర్వించే నీ మేధాసంపత్తితో నీ దేశానికే ద్రోహం తలపెట్టావ్ ... సమయం మించిపోయిందేమీ లేదు. ఇప్పటికైనా ఏ గొడవా చేయకుండా లొంగిపో...''

అతని గుండె నిబ్బరం, చూస్తున్న వాళ్ళందరూ నివ్వెరపోయారు.

''టైగర్! మృత్యువు నీ నెత్తిమీద విహంగంలా విహరిస్తోంది. అందుకే మర్యాదగా చెబుతుంటే నువ్వు వినటంలేదు. బుద్ధిమంతుడివి. ఆ కెమెరా నా హేండోవర్ చేసేయ్. లేదా...''


అతని మాటలు పూర్తవకముందే టైగర్ విరగబడి నవ్వాడు.

''మైడియర్ విష్ణూ! నేరస్థుడెప్పుడూ తనే తెలివిగలవాడని విర్రవీగుతాడు. అదిగో ఆ ఓవర్ కాన్ఫిడెన్స్ నిన్ను అధఃపాతాళానికి నెట్టేస్తూంది.. .. చూడూ... అటుచూడు, అటు ఇటూ నీ చుట్టూర చూడు. ఒక్కసారి చూడు. నీకే తెలుస్తుంది...'' అన్నాడు.

విష్ణువర్ధన్ తల తిప్పి చుట్టూ చూశాడు. నలువైపుల నుంచీ పోలీసులు చుట్టు ముట్టేశారెప్పుడో.

''చూశావా! నువ్వు నన్ను చంపినా పోలీసులు మాత్రం నిన్ను వదలరు. గుర్తుంచుకో...''

విష్ణువర్ధన్లో మార్పు కల్గుతూంది. పళ్ళు



AMRUTA KRISHNA

బిగించి ఆవేశంతో నిలువెల్లా ఉక్రోషంతో వణికిపోయాడు.

"టైగర్! పోలీసుల చేతుల్లో నేను చిక్కటం ఖాయం. కానీ, నిన్ను వదల్ను. నీ చావు నా చేతుల్లో వుంది" మెషిన్‌గన్ అతనివైపు గురిపెడుతుంటే పావని అడ్డు తగిలింది.

"మిష్టర్ విష్ణూ! ఆ పని నన్ను వేయనివ్వండి. నా జీవితాన్ని నాశనం చేసిన ఈ దుర్మార్గుణ్ని నా చేతుల్తో చంపి మరి చస్తాను. ప్లీజ్, ఆ పని నన్ను వేయనివ్వు" అంది ప్రాధేయపడుతూ.

పై నుంచీ లౌడ్‌స్పీకర్లో నుంచి కమీషనర్ గొంతు వినిపించింది.

"డాక్టర్ విష్ణూ! నువ్వు ఎట్టి పరిస్థితిలోనూ తప్పించుకోలేవు. కనీసం నీ స్నేహితుని ముఖం చూసైనా లొంగిపో" అంటున్నాడు.

"నా స్నేహితుడా!? ఎవరు. ఎవరు నా స్నేహితుడు?" అతను గట్టిగా అరుస్తూ అడిగాడు.

"ఇన్స్‌పెక్టర్ ఆదిత్య!!! నీ ముందే నిల్చున్నాడు.. నీ ప్రాణమిత్రున్నే నువ్వు గుర్తుపట్టలేకపోతున్నావు"

విష్ణువర్ధన్ టైగర్ ముఖంలోకి విస్మితంగా చూశాడు.

"నువ్వా?... నువ్వా!?"

"ఔను విష్ణూ! నేనే ఆదిత్యని. నీ మిత్రుణ్ని. మొదట్లో నువ్వీపని చేస్తున్నావంటే నమ్మలేకపోయాను. నిన్ను నీడలా వెంబడించాను. నేరస్తుడివి నువ్వేనని తేలిపోయింది. కానీ తగిన ఆధారాలు లేకుండా దోషిగా నిన్ను చట్టానికి అప్పగించలేను. అందుకే ఈ రూపంలో నా భార్య పావని సహాయం తీసుకున్నాను..."

"యూ డెవిల్! ప్రాణస్నేహితుడ్నే ఉరికంభానికి ఎక్కించాలని ప్రయత్నించే నీలాంటి మిత్రద్రోహిని అస్సలే వదలకూడదు. భార్యా భర్తలిద్దరూ నా చేతుల్లో ఛావాలని రాసుంటే ఎవరేం చేస్తారు? మీ దగ్గరున్న ఆ ఒక్క కెమెరా ఆధారం లేకుంటే నన్నెవ్వరూ ఏమీ చెయ్యలేరు"

పావని షాక్ నుంచీ తేరుకునేలోగా రెప్పపాటు కాలంలో ఆదిత్య తన చేతిలో దాచుకున్న బాంబుని వాళ్ళ మధ్యలోకి విసిరాడు.

ఓ పెద్ద విస్ఫోటకం. రాళ్ళూ — రప్పలూ, దుమ్ము అంతా గందరగోళమైపోయింది.

ఆదిత్య ఏమాత్రం ఆలస్యం చేయక పావని చెయ్యందుకుని పైకి పోలీసులు ఉన్న వైపు ఎగబాకేడు.

అప్పటికే కొందరు గార్డ్స్ మృత్యువాత పడ్డారు.

విష్ణువర్ధన్ రక్తసిక్తమైన గాయాలతో నిస్సత్తువగా పడిపోయాడు.

కమీషనర్ ఆదేశం అనుసరించి కానిస్టేబుల్స్ విష్ణువర్ధన్ చేతులకి బేడీలు తగిలించారు.

ఆదిత్య తన ముఖం మీదున్న మైక్రోటేప్ పీకేసి అతి కష్టంగా కుట్లు వేసిన ప్లాస్టిక్ భాగాలను ముఖం నుంచీ తొలగించేశాడు.

"థాంక్యూ ఇన్స్‌పెక్టర్. నీ వూహే కరెక్ట్ అయింది. అసలైన నేరస్తుణ్ని పట్టించావు. వెల్‌డన్ మై బాయ్."

"థాంక్యూ సర్."

పోలీసు సిబ్బంది వాళ్ళిద్దరిని ఏకాంతంగా అక్కడే వదిలేసి వెళ్ళిపోయారు — బుద్ధిపూర్వకంగా.

ప్రేమతో పావని చెంపల్ని తాకిన ఆదిత్య ఆమె అశ్రువుల తడిని గుర్తించి మరోమారు లాలనగా పిలుస్తూ ఆమె కళ్ళల్లోకి చూసేడు.

ముంగురులు ఆమె నుదుటి స్వేదంతో అస్తవ్యస్తంగా పరుచుకుని వున్నాయి.

మనసు ద్రవించినట్లు లాలనగా ఆమె ఫాలభాగాన ముద్దుపెట్టుకున్నాడు.

తుఫానులో తన వాళ్ళందరిని పోగొట్టుకున్న ఓ నిర్భాగ్య పసికందులా ఆమె వెక్కి వెక్కి ఏడుస్తోంది.

ప్రకృతి వెలుగును పుంజుకుంది — మరో ఆనందమైన రోజుకు స్వాగతం పలుకుతున్నట్టు.

అంతఃమథనాన్ని బహిర్గతం చేసుకునే మరో మార్గం లేక ఊరట కోసం తన కన్నీళ్ళతో ఆదిత్య గాఢ పరిష్వంగంలో పావని గువ్వలా ఒదిగిపోయింది. ●

# సరదా సరదా సిగిరెట్టు...
# మత్తునిచ్చే మందు...



మీకు సిగిరెట్ తాగే అలవాటు కానీ, మందు కొట్టే అలవాటు కానీ ఉందా? అయితే మీరు ఎదుర్కోబోయే దుష్పరిణామాలను గూర్చి తెలుసుకోండి.

1. అధికంగా తాగడం వల్ల నపుంసకత్వం, పొగాకు వల్ల అనారోగ్యవంతులైన పిల్లలు పుడతారు.

2. సిగిరెట్ ఊదుతూ, ఆల్కాహాల్ సేవించే వారి రక్తంలో హీమోగ్లోబిన్ క్షీణించి, మెడ దగ్గరి కణాలు నశించడం జరుగుతుంది.

3. ఒకసారి సిగిరెట్ దమ్ముతో నాలుగువేలకు పైగా రకరకాల రసాయన పదార్థాలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇవి శరీరాన్ని కృంగదీసి బలహీనపరుస్తాయి.

4. రోజుకి ఒక పాకెట్ కన్నా అధికంగా సిగిరెట్ కాల్చే అలవాటున్న వారికి గొంతు కాన్సర్ వచ్చే అవకాశముంది.

5. సిగిరెట్, ఆల్కాహాల్ అలవాటున్న వారికి ఆకలి మందకిస్తుంది. శరీరానికి తగినంత ఆక్సిజన్ లభించకపోవడమే దీనికి కారణం. కేవలం మందు సేవిస్తూ కడుపు నింపుకోవడం వల్ల కడుపులో పుండ్లుపడి అల్సర్ వచ్చే అవకాశముందంటున్నారు డాక్టర్లు. తస్మాత్ జాగ్రత్త.

గొల్లపూడి శైలజ.